జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శుక్రవారం 1-8-2025 పేజీలు : 7

## మోడల్ స్కూల్‌లో ఆన్ లైన్ తరగతులు ప్రారంభం

- విద్య ద్వారా నే ఉన్నత లక్ష్యాలు సాధ్యం అవుతాయి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ప్రజా పాలనలో విద్యకే మొదటి ప్రాధాన్యత కేకే మహేందర్ రెడ్డి



3



# చెట్టమ్మ నువ్వెక్కడ..

## ఏడ కానరాని మొక్కలు నాటే కార్యక్రమం

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 29:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మొక్కలు నాటే కార్యక్రమం ఏడ కానరావడం లేదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాబోవు రోజుల్లో చెట్లు లేక వాతావరణ కాలుష్యం కాకుండా ఉండేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటు చేసి అక్కడ మొక్కలు పెట్టి ఆ నుండి సరపర చేసి ప్రతి ఒక్క కుటుంబానికి మొక్కలు అందజేస్తారు మొక్కలు నాటి కలుపు తీయడానికి ప్రభుత్వం ఉపాధిహామీ ద్వారా పైసలిస్తుంది దీని ద్వారా గ్రామాల్లో గల కూలీలకు ఉపాధి దొరకగా చెట్లు నాటుతారు దేనితో ప్రభుత్వం యొక్క ఆశయం సైతం నెరవేరుతుంది గతంలో ప్రభుత్వాలు వన సంరక్షణ హరితహారం రకరకాల పేర్లతో చెట్లు నాటే కార్యక్రమాన్ని విడుదలుగా ఒక ఉద్యమంగా తీసుకొని హరితహారం వన సంరక్షణ లాంటి పేర్లతోపండ్ల పూల చెట్లతో పాటు రకరకాల చెట్లు ఇచ్చి చెట్లు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది దీనితోగ్రామాల్లో కొంత ఫలితం కనబడింది..

2 లో..




## బిజెపి బురదజల్లే రాజకీయాలు మానుకోవాలి

- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ తెరవెనుక నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుండు
- పనులు పరిశీలించి పనుల జాప్యానికి ఆధారాలు చూపించి మాట్లాడిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

మిగతా 4లో...

# డబుల్ బెడ్రూం ఇళ్లల్లో పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

మౌలిక సౌకర్యాలన్నీ కల్పించాలి..విధుల్లో అధికారులు
అలసత్వం వహించవద్దు..పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి..
డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అన్ని హంగులతో రెడీ చేయండి..ఇందుకు తగిన సహకారం అందిస్తాం..
అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌తో కలిసి చింతకుంట డబుల్ బెడ్రూం ఇళ్ల పరిశీలన

మిగతా 4లో...

**కరీంనగర్ బ్యూరో, జూలై 31, (ప్రజాజ్యోతి):** కొత్తపల్లి మండలం చింతకుంట లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు.. అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. వాటిని అన్ని విధాలుగా రెడీ చేయాలని పేర్కొన్నారు.



## పదవీ విరమణ పొందిన అధికారులను

# సన్మానించి,జ్ఞాపికలు అందచేత

### శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలి

### : మంచిర్యాల డిసిపి భాస్కర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూలై 31:** పోలీస్ శాఖ నందు సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను గురువారం రామగుండం పోలీస్ కమీషనర్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్., పాల్గొని పదవీ విరమణ పొందుతున్న ముగ్గురు పోలీసు అధికారులు, కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ పొందిన అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, 1991 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి ఆర్ ఎస్ఐ గా ఎంపికై అంచలంచలుగా పదోన్నతి పొంది కుటుంబ సభ్యుల సహకారంతో ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా సంఘవిద్రవశక్తులతో పోరాడి యాంటి ఎక్స్ట్రీమిస్ట్ ఆపరేషన్ నందు విధులను నిర్వర్తించి, ప్రస్తుత పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా కొనసాగడానికి కీలకపాత్రను పోషించి విజయవంతంగా పదవి విరమణ పొందడం జరిగింది. ఎన్.నరేష్ బాబు ఇన్స్పెక్టర్, 1983 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 42 సంవత్సరముల 2 నెలలు విధులను నిర్వర్తించడం జరిగింది. జే . సమ్మయ్య ఆర్ఎస్ఐ ఇన్స్పెక్టర్ ,1984 సంవత్సరంలో పోలీసు డిపార్ట్మెంట్ లోకి కానిస్టేబుల్ గా వచ్చి అంచలంచలుగా సర్వీసులోని 41 సంవత్సరముల 6 నెలలు విధులను నిర్వర్తించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ...... గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు సంఘవిద్రోహశక్తులతో పోరాడి కీలకంగా విధులను నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండడానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థను సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలను పోలీసులు సక్రమంగా విధులను నిర్వర్తించడానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం ఎంతగానో ఉంటుందని వారి తోడ్పాటు వల్లనే విధులను నిర్వర్తించి ఉన్నత స్థానాలకు ఎదగగలరని తెలియజేశారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో తమ శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని సూచించారు. తమ ఆరోగ్యాల పట్ల తగు జాగ్రత్తలను తీసుకోవాలని కోరారు. ఎటువంటి అవసరం ఉన్న కమీషనరేట్ పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. పదవి విరమణ పొందిన అధికారులను ప్రభుత్వ వాహనంలో ఇంటి వరకు సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో 13 బెటాలియన్ కమాండెంట్ మూర్తి , స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి , ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్ , ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఏఓ శ్రీనివాస్ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు దామోదర్, మల్లేషం, శ్రీనివాస్, వామన మూర్తి , సూపరింటెండెంట్ లు ఇంద్ర సేనా రెడ్డి, సంధ్య, మనోజ్ కుమార్, సిసి హరీష్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లా కుంట పోచలింగం, స్వామి, పదవి విరమణ అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ ప్రతిష్టకు పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేత



**కొనరావుపేట: జూలై.31(ప్రజా జ్యోతి):** కొలనూరు గ్రామంలో ఆగస్టు 4 న పోచమ్మ నూతన దేవాలయం ప్రతిష్ట కార్యక్రమానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొనలని ఆహ్వాన పత్రిక అందజేసిన పోచమ్మ దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు

# చెట్టమ్మ నువ్వెక్కడ..ఏడ కానరాని మొక్కలు నాటే కార్యక్రమం





**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూలై 29:** కాల్వ శ్రీరాంపూర్ మండలంలో మొక్కలు నాటే కార్యక్రమం ఏడ కానరావడం లేదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాబోవు రోజుల్లో చెట్లు లేక వాతావరణ కాలుష్యం కాకుండా ఉండేందుకు కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటు చేసి అక్కడ మొక్కలు పెట్టి ఆ నుండి సరపర చేసి ప్రతి ఒక్క కుటుంబానికి మొక్కలు అందజేస్తారు మొక్కలు నాటి కలుపు తీయడానికి ప్రభుత్వం ఉపాధిహామీ ద్వారా పైసలిస్తుంది దీని ద్వారా గ్రామాల్లో గల కూలీలకు ఉపాధి దొరకగా చెట్లు నాటుతారు దేనితో ప్రభుత్వం యొక్క ఆశయం సైతం నెరవేరుతుంది గతంలో ప్రభుత్వాలు వన సంరక్షణ హరితహారం రకరకాల పేర్లతో చెట్లు నాటే కార్యక్రమాన్ని విడుదలుగా ఒక ఉద్యమంగా తీసుకొని హరితహారం వన సంరక్షణ లాంటి పేర్లతోపండ్ల పూల చెట్లతో పాటు రకరకాల చెట్లు ఇచ్చి చెట్లు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది దీనితోగ్రామాల్లో కొంత ఫలితం కనబడింది గ్రామాల్లో నాటడానికి చెట్లు ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు చోరువా చూపకపోవడం లేదు పై అధికారులు ప్రజాప్రతినిధులు వచ్చినప్పుడు మాత్రమే ఒకటి రెండు మొక్కలు నాటించి చేతులు దులుపుకుంటున్నారు తప్ప గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం లేదని పలువురు విమర్శిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు చర్య తీసుకొని ఒక ఉద్యమంలో తీసుకొని మొక్కలు నాటి వాతావరణ కాలుష్యాన్ని నివారించాలని మండల ప్రజలు మాజీ ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడి కి ఘన సన్మానం



**జమ్మికుంట, జూలై 31 (ప్రజాజ్యోతి ) :** రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన జమ్మికుంట పట్టణ మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య ను స్థానిక అఖిలపక్ష నాయకులు ఘనంగా సన్మానించారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన పొనగంటి మల్లయ్య ను టిఆర్ఎస్ వి హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆలేటి శ్రీరామ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మృదుస్వభావి స్నేహశీలి పొన్నగంటి మల్లయ్య ను మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోషంగా ఉందని వారి సేవలు జమ్మికుంట లోనే కాకుండా రాష్ట్రస్థాయిలో అందించి మంచి పేరు తీసుకురావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు మాట్లాడుతూ, అంచలంచలుగా ఎదుగుతూ రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న మల్లయ్య భవిష్యత్తులో మరింత ఉన్నతమైన స్థితికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం పొన్నగంటి మల్లయ్య మాట్లాడుతూ, తనపై అభిమానంతో పార్టీలకు అతీతంగా సన్మానం చేయడం సంతోషంగా ఉందని రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేసిన మున్నూరు కాపు సంఘ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో సంఘం అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాతకాల ప్రవీణ్, కౌశిక్, నాగరాజు, వినోద్, కాకతీయ యూనివర్సిటీ ఉద్యమ నాయకుడు గెల్లు రాజు యాదవ్, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ నాటికి టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### బసంత్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) : జూలై-31:** నవంబర్ నాటికి టీబీ పరీక్ష నిర్వహణ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాలకుర్తి మండలం బసంత్ నగర్ లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి.హెచ్.సి లో ఉన్న వార్డులు, ల్యాబ్ లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఉన్న వల్న రేబుల్ (టీబి వ్యాధి సోకే అవకాశం ఉన్న) జనాభా ను గుర్తించి నవంబర్ లోపు వారి స్క్రినింగ్, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిర్వహణ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్.సి.డి సర్వే ద్వారా గుర్తించిన మధుమేహం, బీపి వ్యాధిగ్రస్తులు మందులు సరిగ్గా వాడుతున్నారో లేదో రెగ్యులర్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ల్యాబ్ లో పరీక్ష ఫలితాలు సకాలంలో అందించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం పెద్దపల్లి శాంతి నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ సెంటర్ ను కలెక్టర్లి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనం వండే కిచెన్ ఏరియా, తరగతి గదులను పరిశీలించారు. పిల్లలకు కనీస విద్యా ప్రమాణాలు అందే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల ఎదుగుదల రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్య అధికారులు డాక్టర్ సరళి, డాక్టర్ లక్ష్మీ భవానీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్‌లో ఆన్ లైన్ తరగతులు ప్రారంభం

**విద్య ద్వారా నే ఉన్నత లక్ష్యాలు సాధ్యం అవుతాయి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**ప్రజా పాలనలో విద్యకే మొదటి ప్రాధాన్యత : కేకే మహేందర్ రెడ్డి**

**తంగళ్ళపల్లి జులై 31 (ప్రజా జ్యోతి):**
తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామం లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో ఆన్ అకాడమీ ఆన్ లైన్ తరగతులను సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ విద్య ద్వారా మాత్రమే ఉన్నత లక్ష్యాలు సాధిస్తామని అన్నారు. పేదలు అధికంగా ఉండే ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే పిల్లలకు జాతీయ స్థాయి పోటీ పరీక్షల రాసేందుకు ఆన్ లైన్ తరగతుల ద్వారా మంచి శిక్షణ ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు, ఆన్ లైన్ తరగతుల్లో దేశంలోని నిపుణులైన టీచర్లచే పిల్లలకు బోధన జరుగుతుందని, ఢిల్లీ లో విద్యార్థులకు అందే శిక్షణ నేడు సాంకేతికతను వినియోగించుకుని మన సిరిసిల్ల జిల్లాలోని విద్యార్థులకు కూడా అందిస్తున్నామన్నారు,ప్రతి రోజు కనీసం రెండు గంటల పాటు ఆన్ లైన్ కోచ్చింగ్ తీసుకోవాలని అన్నారు. విద్యార్థి జీవితంలో పదకొండు, పన్నెండు,పదమూడు వ తరగతులు మూడు సంవత్సరాలు చాలా కీలక సమయమని, దీనిని సద్వినియోగం చేసుకుంటే జీవితం బాగుంటుందని అన్నారు.ముఖ్యమైన పాఠ్యాంశాలలో బేసిక్స్ ఇంటర్ లో ప్రారంభం అవుతాయని అన్నారు. కాలిక్యులస్, ఆర్గానిక్ ఫార్మింగ్, ఎలక్ట్రో మ్యాగ్నెటిసమ్ వంటి ముఖ్యమైన పాఠ్యాంశాలను కాన్సెప్ట్ పక్కాగా నేర్చుకోవాలని అన్నారు. ఆన్ లైన్ తరగతులలో మన సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం ఉందని, ప్రతి విద్యార్థి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.విద్యార్థులకు ఏదైనా ఇబ్బందులు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకుని వస్తే సత్వరమే పరిష్కరిస్తామని హామీ ఇస్తున్నామన్నారు.



ప్రభుత్వం కల్పించిన ఆన్ లైన్ తరగతులు శిక్షణ సౌకర్యం విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్న అన్నారు. అనంతరం సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ పేదల విద్యకై నిరంతరం కృషి చేస్తూ, పెద్ద ఎత్తున పేదలకు నిధులు ఖర్చు చేస్తుందన్నారు,సిరిసిల్ల జిల్లాలో పిల్లలకు ఆన్ లైన్ తరగతుల ద్వారా ప్రవేశ పరీక్షలకు ఉచితంగా శిక్షణ అందించేందుకు కలెక్టర్ ప్రత్యేక చోరువ చూపారన్నారు. మోడల్ స్కూల్ లో విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని విజయవంతం కావాలని విద్యార్థులను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తహసిల్దార్ జయంత్ కుమార్ ,కళాశాల ప్రిన్సిపాల్ మామిళ్ళ విఠల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీతంపేట లో హనుమాన్, బ్రహ్మంగారి భక్తుల నీళ్ల సమస్య తీరింది

**సమస్య ను స్పందించి నూతనబోరు కు ఆదేశించిన మంత్రి శ్రీధర్ బాబుకి శీను బాబుకి కృతజ్ఞతలు..**

**ముత్తారం జులై ,31 (ప్రజా జ్యోతి):**
మండలంలోని సీతంపేట గ్రామ హనుమాన్ టెంపుల్ వద్ద మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు. నూతన బోరు నిర్మాణం గత కొద్ది సంవత్సరముల నుండి హనుమాన్ టెంపుల్ వద్ద హనుమాన్ భక్తులు మరియు బ్రహ్మం గారి భక్తులు దీక్ష తీసుకున్నా సందర్భంలో స్నానాలకు త్రాగడానికి భక్తులు ఎదుర్కొంటున్న సమస్యను మాజీ సర్పంచ్ పులిపాక నగేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు కు మరియు టి పి సి సి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు దృష్టి కి తెలుపగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మంచినీళ్ల బోర్ నిర్మాణానికి ఆదేశించారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు బ్రహ్మంగారి భక్తులు సీతంపేట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భక్తుల సమస్యను స్పందించిన ఐ టి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు కి టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు కి మరియు ఈ



కార్యక్రమానికి సహకరించినటువంటి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం కి , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ కి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హనుమాన్ భక్తులు బ్రహ్మంగారి భక్తులు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# పదవీ విరమణ పొందిన పోలీసులకు ఘన సన్మానం

**కరీంనగర్ క్రైం,జులై 31 ,ప్రజాజ్యోతి:**
కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో వివిధ హోదాల్లో సేవలందించి గురువారం పదవీ విరమణ పొందిన ఏడుగురు పోలీసు అధికారులను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ ఒక సాధారణ ప్రక్రియ అని,అనేక సవాళ్లతో కూడుకున్న పోలీస్ ఉద్యోగాన్ని విజయవంతంగా పూర్తి చేసి పదవీ విరమణ పొందడం ఒక గొప్ప విజయమని కొనియాడారు.పదవీ విరమణ పొందిన వారిలో కరీంనగర్ సీసీఎస్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేసిన డి.



రాజేందర్,జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఎం. వెంకటేశ్వర్లు, ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన కె.దామోదర్ రావు,రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఈ. గోపాల్ రెడ్డి,ఏఎస్సై వై. చంద్రమౌళి,ఇల్లందకుంట పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేసిన ఎం.మల్లయ్య,సాయుధ దళ విభాగంలో ఏఆర్ ఎస్సైగా పనిచేసిన ఎం.మహేందర్ రెడ్డి ఉన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ,రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి,కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్సై మామిడి సురేందర్ ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఖోఖో విజేతలకు బహుమతి ప్రధానం చేసిన కలెక్టర్



**చొప్పదండి, జూలై 31(ప్రజా జ్యోతి):**
చొప్పదండి మండల కేంద్రంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో జరిగిన ఖోఖో క్రీడల్లో భాగంగా గురువారం ఫైనల్ పోటీలు జరిగాయి. అండర్ 14 బాయ్స్ విభాగంలో విన్నర్గా బీదర్ జట్టు రన్నరపుగా కృష్ణ జట్టు, గర్ల్స్ అండర్ 14 విభాగంలో విన్నర్ గా కృష్ణ, రన్నరప్ గా సీమోగా, బాయ్స్ అండర్ 17 విభాగంలో విన్నర్ గా బీదర్ రన్నరప్ గా తుమ్మకుర్ ,గర్ల్స్ అండర్ 17 విభాగంలో విన్నర్ గా బీదర్ , రన్నరప్ గా కృష్ణ, బాయ్స్ అండర్ 19 విభాగంలో విన్నర్ గా బీదర్ రన్నరప్ గా కడప, గర్ల్స్ అండర్ 19 విభాగంలో విన్నర్ గా ఖమ్మం, రన్నర్అప్ గా బీద ర్ జట్లు విజయం సాధించాయి. విజేతలకు కలెక్టర్ పమేలాసత్పతి బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పీ. మంగతాయారు, తాహసిల్దార్ నవీన్ కుమార్, ఎంపిడిఓ వేణుగోపాలరావు,మున్సిపల్ కమిషనర్ నాగరాజు, ఎంఈఓ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్..



**జమ్మికుంట, జూలై 31 (ప్రజాజ్యోతి ) :**
ఇల్లందకుంట మండలం సిరిసేడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జవ్వాజి చిరంజీవి - లత దంపతుల కుమారుడు శ్రీహస్ మొదటి పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని వర్తక సంఘం కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగలి రమేష్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. టిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే చిరంజీవి లత దంపతుల కుమారుడి మొదటి జన్మదిన వేడుకలకు కుటుంబ సమేతంగా పింగిలి హాజరై శ్రీహాస్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని దీవిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట తాజా మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, టి పి టి ఎల్ ఏ అధ్యక్షులు రహమాన్, అయిత రాధాకృష్ణ, కొండా విజయ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## పరామర్శ



**కోనరావుపేట: జూలై.31(ప్రజాజ్యోతి):**
కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన బూరుగుపెల్లి దేవయ్య మృతి చెందగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి వారి భౌతిక కాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు అతని వెంట చందనం శ్రీనివాస్ ముత్త మహేష్ రాజేందర్ సాయి గౌడ్ తదితరులు ఉన్నారు.

## డబుల్ బెడ్రూం ఇళ్లల్లో పెండింగ్ పనులు యుద్ధ ప్రాతిపదికనపూర్తి చేయాలి..

**మౌలిక సౌకర్యాలన్నీ కల్పించాలి..విధుల్లో అధికారులు**

**అలసత్వం వహించవద్దు..పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి..డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అన్ని హంగులతో రెడీ చేయండి..ఇందుకు తగిన సహకారం అందిస్తాం..**

**అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి..జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి..అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ తో కలిసి చింతకుంట డబుల్ బెడ్రూం ఇళ్ల పరిశీలన**



**కరీంనగర్ బ్యూరో, జూలై 31, (ప్రజాజ్యోతి):** కొత్తపల్లి మండలం చింతకుంట లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులు.. అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. వాటిని అన్ని విధాలుగా రెడీ చేయాలని పేర్కొన్నారు.గురువారం కొత్తపల్లి మండలం చింతకుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఇందుకు గల కారణాలపై ఆరా తీశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇంకా ఏమేమి పనులు పెండింగ్లో ఉన్నాయని వాకబు చేశారు. పెండింగ్లో ఉన్న పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. వాటికి అధిక ప్రాధాన్యత ఇస్తూ సత్వరమే పూర్తి చేయాలనీ, డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లకు అన్ని హంగులు కల్పించి రెడీ చేయాలని పేర్కొన్నారు. డబుల్ బెడ్ రూమ్ లకు ఎక్కడా ఏమి అవసరం ఉన్నా వాటి పనులు చేపట్టాలనీ, ఇందులో ఉదాసీనంగా ఉండవద్దని అధికారులకు సూచించారు. ఇందుకు పనులకు సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి అధికారులకు అందించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. దాదాపు 660 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందనీ, ఇందులో పెండింగ్ పనులను పూర్తి చేయాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఏర్పాటు చేయని చోట తలుపులు..ఫ్లోరింగ్ నిర్మాణం.. విద్యుత్ వైరింగ్.. గ్రిల్స్ ఏర్పాటు చేయాలనీ, ఇంకేమైనా పనులు ఉన్నా వాటిని చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. పనులకు సంబంధించిన అంశంపై తాము సహకరిస్తామనీ, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సకల వసతులు కల్పించి, అన్ని హంగులతో రెడీ చేయాలని ఆదేశించారు. అనంతరం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన పనులపై మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పనులు పెండింగ్లో పెట్టడానికి గల కారణాలు.. ఏమేం పనులు చేపట్టాలి.. ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుంది. ఎంత నిధుల అవసరమవుతాయి.. అనే అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను అధికారులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దనీ, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను పూర్తి చేయాలని పేర్కొన్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలనీ అలసత్వం వహించవద్దని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్. ఆర్ అండ్ బి ఈఈ నరసింహా చారి పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లేష్‌ది ముమ్మాటికి కుల దురహంకార హత్యే

**హంతకులపై పోలీసులు అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి**

**మృతుని కుటుంబానికి 25 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలి**

**కులాంతర వివాహాలకు ప్రభుత్వాలు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలి.**

**మేజర్లు అయిన ప్రేమ జంటలకు పోలీస్ శాఖ రక్షణ కల్పించాలి.**

**ప్రజా సంఘాల నాయకులు బండారి కనకయ్య, ముడిమడుగుల మల్లన్న, పొన్నం రాయమల్లు, మార్షల్ దుర్గం నగేష్ లు**




**వెల్గటూరు/పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జులై 31:** వెల్గటూర్ మండలం కిసాన్రావుపేటకు చెందిన సల్లూరి మల్లేష్ ది ముమ్మాటికి కుల దురహంకార హత్యేనని నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం జాతీయ స్టీరింగ్ కమిటీ చైర్మన్ బండారి కనకయ్య, తెలంగాణ రైతు సమస్యలు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, టిపి జేఏసీ రాష్ట్ర నాయకులు పోన్నం రాయమల్లు, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ లు ఆరోపించారు. ఈ మేరకు వారు గురువారం సమతా సైనిక దళ్ ఆధ్వర్యంలో వెల్గటూరు మండలం కిషన్రావు పేటలో జులై 17 న హత్యకు గురైన సల్లూరి మల్లేష్ కుటుంబ పరామర్శకు వెళ్లారు. ఈ ఘటనపై స్థానికుల ద్వారా ఆరాతీశారు. మృతుడు సల్లూరి మల్లేష్ ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ జోహార్లు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ అన్ని విధాల అండగా ఉంటామని భరోసానింపారు. అనంతరంవారు మాట్లాడుతూ రాష్ట్రంలో కుల దురహంకార ఘటనలు రోజురోజుకిపెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, మంథని మధుకర్, నల్గొండ ప్రణయ్ , మొన్న బంటి ఇప్పుడు సల్లూరి మల్లేష్ కవికులదురహంకార హత్యలని వారు పేర్కొన్నారు. ఇటీవల జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కిషన్ రావుపేటగ్రామంలో నేతకాని దళిత కుటుంబానికి చెందిన సల్లూరి మల్లేష్ (వయసు 26) అనే యువకుడుప్రేమించిన యువతిని కలవడానికి వచ్చినసందర్భంలో, ఆ యువతికి చెందిన తండ్రి, బాబాయిలుకత్తులతో దాడి చేసి మల్లేషన్ను హత్య చేయడం హేయమైన చర్య అని అన్నారు. మల్లేష్ తక్కువ కులానికి చెందినవాడు అన్నదేఈ హత్యకు ప్రధాన కారణమని చెప్పారు. ఇది పూర్తిగా కులదురహంకార హత్య అని ఖరారు చేశారు. మనసుల్లో సమానత్వం రావాలంటే కులాంతర మతాంతర వివాహాలు చేసుకోవాలని రాజ్యాంగం చెబుతుంటే 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఇంకా కులమంటూ, మతమంటూ ప్రతిరోజు హత్యలు అత్యాచారాలు , మానభంగాలు పరువుహత్యలు జరుగుతూ ఉండడం బాధాకరమన్నారు. సల్లూరి మల్లేష్ కేసును పోలీసులు, అధికార రాజకీయ పార్టీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. మృతుడు మల్లేష్ పై లేనిపోని అబాండాలతో రౌడీ శీటర్ ఓపెన్ చేయడం దారుణం అన్నారు. ప్రస్తుత డీఎస్పీని మల్లేష్ కేసును తప్పుదోవ పట్టిస్తున్నారని వెంటనే డి.ఎస్.పి మార్చి అతని స్థానంలో ఎస్పీ ర్యాంకులో ఉన్న అధికారితో న్యాయ విచారణ చేపట్టాలన్నారు. మల్లేష్ హత్యలో నలుగురు పాత్రధారులను వెంటనేఅరెస్టు చేయాలని, మల్లేష్ కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కులం, మతం, ప్రాంతం అనే అడ్డంకులు ప్రేమ, వివాహాల్లోఉండకూడదని, రాజ్యాంగం అందించిన హక్కులకు భంగంకలిగించకూడదని అన్నారు. ప్రజాస్వామిక భావజాలంకలిగిన ప్రతి ఒక్కరూ మల్లేష్ హత్యను ఖండించాలనిపిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి చేసిన"కులాంతర వివాహిత రక్షణ చట్టం" వాగ్దానం ఎందుకు అమలు కావడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అప్రమత్తమై ఆ చట్టాన్ని తీసుకురావాలని, కులాల పేరుతో జరుగుతున్న హత్యలను తక్షణమే ఆపాలన్నారు. ఇకపై రాష్ట్రంలో ఈ తరహా హత్యలు జరగకుండాప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల మల్లేష్ కుటుంబానికి ప్రజా సంఘాలు అండగా ఉండి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ నాయకులు దుర్గం విశ్వనాథ్, దూట రాజు, బండారి శివశంకర్ గూడూరు లవన్ కుమార్, నేతకాని మహర్ సంక్షేమ సంఘం నాయకులు గోగు దేవేందర్ తాళ్లపెల్లి సత్తన్న, వెంకటేష్, సిద్ధార్థ, సత్యనారాయణ, లక్ష్మణ్, దర్శనాల విజయ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బురదజల్లే రాజకీయాలు మానుకోవాలి

**కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ తెరవెనుక నుంచి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుండు**

**పనులు పరిశీలించి పనుల జాప్యానికి ఆధారాలు చూపించి మాట్లాడిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**కరీంనగర్ బ్యూరో, జూలై 31, (ప్రజాజ్యోతి) :** తీగలగుట్టపల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులకు మూడు సంవత్సరాల క్రితం శంకుస్థాపన చేసి రైల్వే నుండి స్ట్రక్చరల్ డిజైన్ మరియు డ్రాయింగ్స్ ను పూర్తి చేయకుండా అలసత్వం ప్రదర్శించి భూసేకరణ కాకపోవడం వల్ల పనులు జరుగలేదని రాష్ట్ర ప్రభుత్వం పై నెట్టేయాలని చూస్తున్న బిజెపి నిజ స్వరూపం ప్రజలకు తెలుపడానికే పనులు పరిశీలించి వాస్తవాలు మీడియా ద్వారా తెలియజేస్తున్నానని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. 2025 మార్చి 27 వ తారీఖు రోజు డ్రాయింగ్స్ ఫైనల్ అయ్యాయని ఆర్ అండ్ బి అధికారులు మెయిన్ పియర్స్ వదిలి పెట్టి మిగతా పియర్స్ పనులు పూర్తి చేసి డ్రాయింగ్స్ కోసం వేచి చూడాల్సి వచ్చిందని గత అయిదు సంవత్సరాలు ఎంపిగా ఇప్పుడు కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి ఉన్న బండి సంజయ్ కుమార్ డ్రాయింగ్స్ విషయంలో జాప్యం చేశారని నరేందర్ రెడ్డి మండిపడ్డారు. విషయాన్ని కప్పి పుచ్చడం కోసం భూసేకరణ జరగక పోవడం వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం పై నెట్టే ప్రయత్నాలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని నరేందర్ రెడ్డి అన్నారు.బిజెపి నాయకుల డైవర్షన్ పాలిటిక్స్ పైనే నిమగ్నమై ఉన్నారని డివిజన్ల డిలిమిటేషన్ విషయంలో ఎంఐఎం కు అనుకూలంగా చేశామని,బిసి లకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో ముస్లింలకు కేవలం 1.8 శాతం వస్తే పది శాతం వస్తుందని మూడు సంవత్సరాలుగా కనీసం డ్రాయింగ్స్ పూర్తి చేయలేక పనులు ఆలస్యమైతే దాన్ని రాష్ట్ర ప్రభుత్వం పై నెట్టేయాలని చూడడం ఇవన్నీ కూడా బిజెపి డైవర్షన్ పాలిటిక్స్ అని నరేందర్ రెడ్డి విమర్శించారు. ఇప్పటికైనా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బిజెపి నాయకులు చిత్తశుద్ధితో పనులు పూర్తి చేయడంలో సహకరించాలని కోరారు.

# దొంగతనం కేసులలో నిందితునికి 3 సంవత్సరాల జైలు శిక్ష,1000 రూపాయల జరిమాన

**జగిత్యాల, జూలై 31,(ప్రజాజ్యోతి):** ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరెళ్ల గ్రామ శివారులో గల సాంబశివ ఆలయంలో 2025 మార్చి 4 రోజున ఎవరో గుర్తుతెలియని వ్యక్తి ఆలయం లోకి ప్రవేశించి హుండీ పగలగొట్టి అందులో ఉన్న డబ్బులను ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు దొంగలించారని ఆలయ కమిటీ చైర్మన్ రాజయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన ధర్మపురి ఎస్సై ఉదయ్ కుమార్ తన సిబ్బందితో కలిసి దొంగతనాలు చేసిన నిందితుడు ఉబ్బిది శేఖర్, వయస్సు 22 సంవత్సరాలు,జగిత్యాలకు చెందిన వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పరిచారు. కోర్టు కానిస్టేబుల్ మహేశ్ సాక్షులను ప్రవేశపెట్టగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్ తమ వాదన వినిపించగా నేరం రుజువు కావడంతో నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష, 1000 రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి ఏగి జానకి జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ధర్మపురి తీర్పునిచ్చారు.

# పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారుల సేవలు స్ఫూర్తివంతం

**ౣపదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సంతోషంగా గడపాలని ఆకాంక్ష.**

**ౣజిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.**




**జగిత్యాల క్రైమ్, జూలై 31,(ప్రజాజ్యోతి):** విధి నిర్వహణలో అందరి మన్ననలు అందుకొని పదవీ విరమణ పొందుతున్న ఏ.ఎస్.ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ ఎండీ అహ్మద్ పాషా ని శాలువా,పులమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసిన ఎస్పీ.గురువారం రోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జరిగిన పదవీ విరమణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు.ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. విజయవంతంగా సర్వీస్ పూర్తి చేసిన అధికారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం,సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. సుధీర్ఘకాంగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన సేవను మరువమని,పదవీవిరమణ చేసిన మీరు కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదు అని అన్నారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షినారు.అనంతరం పదవి విరమణ పొందిన ఏ.ఎస్.ఐ చంద్రయ్య, హెడ్ కానిస్టేబుల్ అహ్మద్ పాషా ను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ తో ఘనంగా వీడ్కోలు పలికారు.

# టి డబ్ల్యూ జె ఎఫ్ కార్యవర్గానికి ఆత్మీయ సన్మానం



**జగిత్యాల టౌన్, జూలై 31,(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఘనంగా సన్మానించారు.గురువారం జిల్లా కేంద్రంలోని బిఎల్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి నాయకులు సత్యం, జున్ను రాజేందర్ లు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని అన్నారు.ఎన్నో సంవత్సరాలుగా జర్నలిస్టులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా అనేక సమస్యలను వెలుగులోకి తెచ్చి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ఉన్నారని ప్రశంసించారు. ఎటువంటి జీతభత్యాలు తీసుకోకుండా సామాజిక సేవలో తమ జీవితాలను కొనసాగిస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వం అన్నివేళలా, అన్ని విధాల సహకారం అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని, కొత్త అక్రిడేషన్ కార్డులు జారీ చేయాలని బిజెపి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ద్యావర సంజీవరాజు, ఎం. రవీందర్ రావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రేణికుంట శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాగం రమేష్, కాసం శ్రీనివాస్ రెడ్డి, పిప్పరి శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆముద లింగారెడ్డి, సంయుక్త కార్యదర్శి లు అనంతుల కాంతారావు, కార్యవర్గ సభ్యులు వేముల కృష్ణ, ఎండి ఆజం, చింత రోజా, గోపాడి నరేందర్ రావు, కొప్పుల శ్రీధర్, బాస మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అపన్న హస్తం కోసం ఎదురుచూపులు

**విది నిర్వాహణలో కాలు కోల్పోయిన తండ్రి**

**షుగర్ వ్యాదితో కాలు కోల్పోయిన కొడుకు**

**ఆదుకోవాలని వినతి**





**ఎల్లారెడ్డిపేట,జూలై 31 (ప్రజా జ్యోతి):** విది వక్రీకరించి తండ్రి, కొడుకులిద్దరికి కుడి కాళ్ళను తొలగొంచారు. వివరాల్లోకి వెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన తండ్రి కొడుకులు, తండ్రి బాద రాములు వీఆర్ఏగా విధులు నిర్వహిస్తుండగా నెల క్రితం విధులకు బైక్ పై వెళ్తుండగా తహశీల్దార్ ఆఫీస్ ముందు మరో బైక్ గుద్దడంతో కుడి కాలు నుజ్జు నుజ్జయింది. దీంతో హైద్రాబాద్ లోని ఓ హస్పిటల్ కు తీసుకెళ్లగా డాక్టర్లు కుడి కాలును తీసేశారు. అంతకుముందు కొడుకు బాద గోపాల్ వ్యవసాయ పనులు చేస్తుండగా కుడి కాలు వేలుకు ఇన్ఫెక్షన్ సోకి పెద్ద గాయం అయ్యింది. షుగర్ వ్యాది ఉండడం వల్ల కుడి కాలును రెండెండ్ల క్రితం హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ హస్పిటల్ లో డాక్టర్లు తీసేశారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉండి కుటుంబాన్ని పోషించాల్సిన సమయంలో ఇద్దరు చెరో కుడికాలు కోల్పోయి ఒకే గదిలో రెండు మంచాలలో తండ్రి కొడుకులు పడుకొని బిక్కుబిక్కు మంటూ దీన స్థితిలో ఉన్నారు. రాములు భార్య వరవ్వ, గోపాల్ భార్య రమపై కుటుంబ బారం పడడంతో గోపాల్ కొడకును అప్పుచేసి 3నెలల క్రితం గల్ఫ్ పంపించారు. ఆకుటుంబం తీవ్ర ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. దీంతో వారు ఆర్థిక చేయూత కోసం దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నారు. కాగా ప్రభుత్వం తన కోడలు రమ కు వీఆర్ఏ ఉద్యోగం ఇప్పించాలని వేడుకుంటున్నారు.

# ఎంపీ నిధులతో బోర్ పాయింట్ ప్రారంభం

**కొడిమ్యాల,జూలై 31,(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో ఎస్సి కాలనీ,నాచుపల్లిబ్రిడ్జిసమీపంలోగలవైకుంఠదామంవద్దతాజామాజీసర్పంచ్ ఏలేటి మమత-నర్సింహారెడ్డి,బీజేపీ నాయకుల చొరవతో ఎంపీ నిధులతో బోర్ మంజూరు చేయగా గురువారం మమత-నర్సింహారెడ్డి,గ్రామస్తులతో కలిసి కొబ్బరికాయ కొట్టి బోర్ విజయవంతంగా వేయించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన కేంద్రమంత్రి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్కుకృతజ్ఞతలుతెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.



# ఇంటలిజెన్స్ అడిషనల్ ఎస్పీ గౌస్ బాబా పదవి విరమణ

**ౣసిబ్బందించే ఆత్మీయ సన్మానం.**

**ౣపాల్గొన్న జగిత్యాల జోనల్ ఇంటలిజెన్స్ అధికారులు,సిబ్బంది.**




**జగిత్యాల, జూలై 31,(ప్రజాజ్యోతి):** ఇంటెలిజెన్స్ కరీంనగర్ రీజినల్ అధికారి, అడిషనల్ ఎస్పీ ఎండి గౌస్ బాబ పదవి విరమణ చేయగా పదవి విరమణ సందర్బంగా జరిగిన ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లాల ఇంటెలిజెన్సీ విభాగం జగిత్యాల జోనల్ ఇన్స్పెక్టర్ బాణాల రాజేందర్, ఎస్సై వెంకన్న,జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ వావిలాల గంగాధర్, ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాస్, కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వర్లు,రియాజ్, ఫీల్డ్ అధికారులు రషీద్, రాము,శ్రీధర్ రావు, కొమురయ్య, హెూంగార్డులు. సంపత్,తిరుపతి లు పాల్గొని అడిషనల్ ఎస్పీ గౌస్ బాబాకు పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం సిబ్బంది అడిషనల్ ఎస్పీ గౌస్ బాబా సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల, కరీంనగర్,పెద్దపెల్లి అధికారులు, సిబ్బంది మిత్రులు శ్రేయోభిలాషులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీరు కలుషితమైన స్పందించరా

- తాటి పెల్లి గ్రామస్తుల ఆవేదన





మల్యాల, జూలై 31, (ప్రజాజ్యోతి): త్రాగునీరు కలుషితమైన స్పందించరా? అంటూ తాటిపల్లి గ్రామ ప్రజలు గ్రామ పంచాయితీ అధికారులను ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న త్రాగునీటి పైప్ లైన్ గేట్ వాల్ పగిలిపోయి వాటర్ సప్లై సమయంలో ఉబికి రావడం వాటర్ సప్లై ఆగిపోయిన తర్వాత అందులో ఉన్న కలుషిత నీటితో మళ్ళీ ఆ పైప్ లైన్ లోకి వెళ్లడం జరుగుతున్న అధికారులు పట్టనట్టు ఉంటున్నారు. గతంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్లిన చేపిస్తామంటూ మాట దాటవేస్తున్నారని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. అసలే వర్షాకాలం త్రాగునీరు సరిగా లేకుంటే ప్రజలు జబ్బున పడే అవకాశం ఉంటుంది. గత కొన్ని రోజుల క్రితం స్వల్పంగా కురిసిన వర్షానికి ఆ గేట్ వాల్ గుంతలోకి వర్షపు నీరు నిండడం ఆ నీరు రివర్స్ పైప్ లైన్ లోకి వెళ్లడం జరిగిందని స్థానికులు తెలుపుతున్నారు. పక్కన ఎవరు చెత్త వేసిన ఆ గుంతలోకే వెళ్లి నిండుతుందని మరమ్మత్తులు చేసి గుంత లేకుండా గేట్ వాల్ పైనే అమర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు. వాహనదారులు గేటు వాల్ గుంతను గమనించకుండా వెళ్తే గుంతలో పడి ప్రమాదం జరిగే అవకాశం ఉన్నట్లు గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇట్టి విషయంపై అధికారులు స్పందించి పని పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## జగిత్యాల జిల్లా మహిళలకు మరింత చేరువగా" సఖి "

జగిత్యాల టౌన్, జూలై 31,(ప్రజాజ్యోతి):జగిత్యాల జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి వెంకట మల్లికా సుబ్రమణ్య శర్మ గురువారం రోజు సఖి కేంద్ర%శీ%లో న్యాయ విజ్ఞాన సదస్సులో



పాల్గొన్నారు, వన్ సెంటర్ (సఖి ) ఆపదలో ఉన్న మహిళలను అన్నివిధాలా ఆదుకునే చోటు.గృహహింస, వేధింపులు, దాడులు, ప్రమాదాలకు గురైన మహిళకు తక్షణవైద్యం, న్యాయ, ఆర్థికసాయం అందించే కేంద్రం. ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న ఈ కేంద్రాలను మహిళలకు మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ కసరత్తు చేస్తోంది అని వివరించారు అలాగే మహిళలకు ఉన్న చట్టాల మీద అవగాహనా కలిపించారు. మహిళలపై దాడులు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ కేంద్రం ద్వారా అందించే సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ న్యాయవాదులు చంద్ర మోహన్,సతీష్,విజయ్ కృష్ణ,అనురాధ డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ సూపరింటెండెంట్ వెంకన్న సఖి అడ్మిన్ లావణ్య, ఉద్యోగిని శారద సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ తమ హక్కులు తెలుసుకోవాలి

చొప్పదండి, జూలై 31(ప్రజా జ్యోతి): ప్రతి ఒక్కరూ తమ హక్కులు, బాధ్యతల గురించి తెలుసుకోవాలని, ఇతరుల హక్కులను గౌరవించాలని చొప్పదండి మాజీ ఎంపీపీ చిలక రవీందర్ అన్నారు. గురువారం



వెదురుగట్టలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. మాజీ ఎంపీపీ మాట్లాడుతూ అందర్నీ సమానంగా చూడాలని, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. కార్యక్రమంలో డిటి శ్రీనివాస్, ఆర్ ఐ ట్రిపాల్ సింగ్, మార్కెట్ డైరెక్టర్ సంజీవ్, దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపెల్లి తహసిల్దార్ కార్యాలయం ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, జులై31,ప్రజాజ్యోతి: జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా గురువారం రోజున తహసీల్దార్ కార్యాలయం ను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ తెలంగాణ ప్రభుత్వం గత నెల కిందట నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తు ను క్షుణ్ణంగా పరిశీలించి వచ్చే ఆగస్టు నెల 14 వరకు పూర్తి చేయాలని అధికారుల ను జిల్లా కలెక్టర్ సూచించారు.అదే విధంగా మీ సేవా సర్టిఫికెట్లను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్లను ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు సూచించారకలెక్టర్ వెంట గొల్లపల్లి మండల తహసిల్దార్



వరంధన్ , రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పట్టదారుల వివరాలను పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలి

### రెండు రోజుల్లో రిపోర్ట్ అందించాలి..

**- రాష్ట్ర సిసిఎల్ఎ కమిషనర్ లోకేష్‌కుమార్ - సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీహనుమంతు**

బీర్ పూర్, జూలై 31, (ప్రజాజ్యోతి): రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు.. పహనీలోని వివరాలపై పారదర్శకంగా ఎంక్వయిరీ చేయాలని రాష్ట్ర సిసిఎల్ఎ.. కమిషనర్ లోకేష్ కుమార్ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంత లు ఆయా జిల్లా కలెక్టర్ లను ను ఆదేశించారు. జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం కొమనపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ చేపట్టిన (రీ-సర్వే) పై గురువారం రాష్ట్ర సిసిఎల్ఎ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ లోకేష్ కుమార్ హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జగిత్యాల కలెక్టరేట్ నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ), బీ ఎస్ లత ఆర్డీవో మధుసూదన్, ఏడి ఎస్ %డ% ఎల్ ఆర్ ఎస్ బీర్ పూర్ తహసీల్దార్ సుజాత పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. అధికారులకు పలు, సూచనలు సలహాలు అందజేశారు. బీర్ పూర్ మండలం కొమనపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద (రీ-సర్వే)కు సంబంధించి తీసుకున్నామని తెలిపారు. రీ సర్వే చేసిన పట్టాదారుల వివరాలు.. పహనీలోని వివరాలు ఎంక్వైరీ చేసి 2 రోజుల్లో రిపోర్ట్ సమర్పించాలని జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ



చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ. సర్వే సిబ్బందికి ఫీల్డ్ వెళ్ళి విచారణ జరిపి రిపోర్టు సమర్పించాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి అధికారులు పూర్తి పారదర్శకంగా.. చట్టం ప్రకారం.. నిబంధనల మేరకు వ్యవహరించాలని కమిషనర్ పేర్కొన్నారు. ఎక్కడా నిర్లక్ష్యం వహించినా అధికారులదే పూర్తి బాధ్యత అని.. ఇందుకు బాధ్యతయుతంగా పనిచేయాలని కమిషనర్ ఆదేశించారు. నిర్లక్ష్యం వహించినట్టు తెలిస్తే చర్యలు తప్పవని కమిషనర్ పేర్కొన్నారు.

## అభిమానం చాటుకున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు

**ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయి కడప పెట్టుకుంటున్న శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటంతో కలసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు**





కొనరావుపేట:జూలై.31(ప్రజా జ్యోతి): మండలం లోని పల్లిమక్త గ్రామానికి చెందిన నాయిని నరహరి- లావణ్య దంపతులు గత కొన్ని సంవత్సరాలుగా ఇల్లు లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో తమకు ఇల్లు మంజూరి అయ్యిందని, చాలా సంవత్సరాల ఎదురు చూపుల తర్వాత స్వంత ఇంటి కల నెరవేరడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.ఇల్లు నిర్మాణ దశలో ఉండి ప్రస్తుతం ఇల్లు కడప పెట్టుకున్న సందర్భంగా పూజా కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటంతో తమ అభిమానాన్ని చాటుకున్నారు.ప్రజా ప్రభుత్వంలో తమకు అన్ని రకాల పథకాలు అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు అలాగే పల్లిమక్త గ్రామంలో 14 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో 13 మంది లబ్ధిదారులు ఇల్లా నిర్మానం చేపట్టగా 6 గురికి ఒక లక్ష రూపాయలు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో జమ చేశారని ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి కొలనూరు ఫ్యాక్స్ మాజీ డైరెక్టర్ చిద్రవేణి ప్రభాకర్ జాగిరి శంకర్ ఎనగంటి రాములు ముదిరాజ్ సంఘం మండల మాజీ అధ్యక్షులు జిన్న రాములు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై దాడి

**-గుడుంబా తయారీ రవాణా లాంటి**

**నేరాల పాల్పడితే కఠిన చర్యలు**

**నేరాల పాల్పడితే కఠిన చర్యలు -ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్**



**ఎల్లారెడ్డిపేట,జూలై 31 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని కిష్ట నాయక్ తండ ,అల్మాస్పూర్ తండా, బుగ్గ రాజేశ్వర తండాలలో దాడులు నిర్వహించి 300 లీటర్ల పానకం ధ్వంసం చేసి, 20 కిలోల బెల్లం 10 కిలోల పటిక 20 లీటర్ల గుడుంబా స్వాధీనపరచుకొని మూడు కేసుల నమోదు చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేశామని ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు ఈ దాడులలో డి టి ఎఫ్ ఎస్ ఐ శైలజ మరియు సిబ్బంది రాజు కిషోర్ మల్లేష్ వర్మ హమీద్ సుమన్ రాకేష్ లు పాల్గొన్నారు గ్రామాలలో నాటు సారా కానీ తయారికి సంబంధించిన ముడి సరుకులు కానీ ఎవరైనా కలిగి ఉన్నట్లయితే తమకు సమాచారం ఇవ్వాలని ఇందుమూలంగా తెలియజేశారు.

# రైతులకు ఎరువుల సమస్య రాకుండా చూడాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్ బ్యూరో, జూలై 31, (ప్రజాజ్యోతి) :**రైతులకు ఎరువుల సమస్య రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి.. వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో గురువారం డీఈవో భాగ్యలక్ష్మి, ఏడీఏలతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు.అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తూ..ఎరువుల దుకాణాల్లో ధరల పట్టికను సూచించేలా బోర్డును ఏర్పాటు చేయించాలన్నారు. ఎరువులు నిల్వ చేసే గోదాములు శుభ్రంగా ఉంచాలన్నారు. ప్రతి కొనుగోలును తప్పనిసరిగా రిజిస్టర్ లో నమోదు చేయాలని పేర్కొన్నారు. స్టాక్ నిల్వ వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. దుకాణాల్లో తప్పనిసరిగా టోల్ ఫ్రీ నెంబర్ రైతులకు కనిపించేలా ఏర్పాటు చేయించాలన్నారు. ఆయిల్ ఫామ్ సాగు పెంచాలి.జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు పెంచేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ ఫాం సాగు చేస్తే కలిగే లాభాలు, ప్రభుత్వం అందించే రాయితీని రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు,

# సీఎం దిష్టిబొమ్మ దగ్ధం...

## అడ్డుకున్న పోలీసులు

**-విద్యార్థులకు అన్యాయం చేస్తున్న సీఎం-ఏబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్**



**హన్మకొండ జిల్లా ప్రతినిధి, జూలై 31,(ప్రజా జ్యోతి):**: తెలంగాణా రాష్ట్రములో విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. గురువారం రోజున కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ ముందు ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సీఎం దిష్టి బొమ్మనీ దహనం చేయడానికి వెళ్తున్న ఏభిఎస్ఎఫ్ నాయకులను కెయూ సీఐ రవికుమార్ అడ్డుకోవడం జరిగింది. అనంతరం ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ రాష్ట్రములో విద్యార్థుల తల్లిదండ్రుల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడంతో వచ్చాక రాష్ట్రానికి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి పూర్తిగా విద్యార్థుల అన్యాయం చేయడం జరుగుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో విద్యాశాఖకి మంత్రినీ కేటాయించకపోవడం చాలా బాధాకరమని అన్నారు. జిల్లాలో ప్రైవేట్ యాజమాన్యాలు పరిమిషన్ ఒక్క దగ్గర తీసుకొని విచ్చలవిడిగా బ్రాంచిలు ఓపెన్ చేసుకొని అధిక ఫీజులను వసూలు చేస్తున్న కానీ విద్యా శాఖ అధికారులు స్పందించకపోవడం చాలా బాధాకరమని తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలనీ రాష్ట్రనికి విద్యాశాఖకి మంత్రినీ నియమించకపోతే అన్నారు. విద్యార్థులను కూడగట్టుకొని జిల్లాలో ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన దీక్ష నీ చేపడుతాం అని మంద నరేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏభి ఎస్ ఎఫ్ నాయకులు విజయ్, నందు, విష్ణు, పీటర్, శ్రీకాంత్, పవన్, అరవింద్, నవీన్, తరుణ్, గణేష్, వంశీ, గోవింద్, సమ్మయ్య, సూర్య సాయి తదితరులు పాల్గొన్నారు.



## 3న మంత్రి వివేక్ కు పౌర సన్మానం

**మాల సంఘం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు వెంకటి**




**గోదావరిఖని , జూలై 31(ప్రజా జ్యోతి) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఈనెల 3న రాష్ట్ర కార్మిక,గనులు,ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేకానందకు మాల సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు వెంకటి,ఐ ఎన్ టి యూ సి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ కోటేశ్వర్లు తెలిపారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగినవిలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.రాజకీయాలకతీతంగా ఈ కార్యక్రమం తలపెట్టామని,సంఘటిత,సంఘటిత రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని అన్ని కుల సంఘాలు,పార్టీలకతీతంగా నాయకులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.విలేకరుల ఈ సమావేశంలోనాయకులుబద్దండేనియల్,కొర కుమార్,బి.చందర్,నర్సింగ్ దొర,ఎరకల లక్ష్మణరావు,పిట్టల వెంకటి,ఎరుకల లింగయ్య,దాసరి రామస్వామి పాల్గొన్నారు.

## ఉద్యోగులకు పదవి విరమణ సహజం

**కార్యదర్శుల సంఘం రాష్ట్ర గౌరవఅధ్యక్షులు రూప్ సింగ్**



**సుల్తానాబాద్, జులై 31 ( ప్రజా జ్యోతి):** ప్రభుత్వ రంగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పదవి విరమణ సహజమని పి ఎ సి ఎస్ కార్యదర్శుల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎల్ రూప్ సింగ్, సింగిల్ విండో చైర్మన్ కోట వీణ రాజమల్లారెడ్డి లు అన్నారు. గురువారం మండలంలోని కనుకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 31 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న బొంగోని శంకరయ్య గౌడ్ ఆత్మీయ సన్మాన సభ కనుకుల లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా కార్యక్రమానికి హాజరైన పలువురు మాట్లాడుతూ, ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే సమాజంలోని రైతుల శ్రేయస్సు కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి శంకరయ్య అని 31 సంవత్సరాలుగా ఈ ప్రాంత రైతాంగానికి ఎనలేని కృషి చేశారని తమ ప్రాంతం బాగుంటే రైతులు బాగుంటారని సంకల్పంతో వారి పదవీకాలంలో ఉన్న చైర్మన్ పాలకవర్గ సభ్యులతో కలిసి పని చేశారని రైతులకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించేందుకు ముందుండే వ్యక్తిగా మంచి పేరు సంపాదించారని పేర్కొన్నారు. సకాలంలో ఫర్టిలైజర్ పెటిసైడ్ సీడ్స్ అందించడంతోపాటు సొసైటీనీ అంచెలంచెలుగా ఎదిగేలా చైర్మన్ లతో కలిసి మంచినీటి సౌకర్యం బ్యాంకు రంగా సేవలు చిరు వ్యాపారులకు లోన్ సౌకర్యం తో పాటు ఇతరత్రా సౌకర్యాలను సైతం కల్పించడంలో సఫలీకృతమయ్యారని పేర్కొన్నారు. మండలంలోని రైతులతో పాటు జిల్లా రాష్ట్ర స్థాయిలో కార్యదర్శిల సంఘం లో చురుకుగా పాల్గొంటూ సేవలందించారని పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో శేష జీవితాన్ని సంతోషంగా గడపాలని భగవంతుడు వారికి ఆయురారోగ్యాలు అందించాలని కోరారు. అనంతరం జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ పిఎసిఎస్ సంఘాల చైర్మన్ లు, కార్యదర్శులు, బ్యాంకు సిబ్బంది కుటుంబ సభ్యులు బంధుమిత్రులు రైతులు శంకరయ్య ను శాలువాలు గజ మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లు జూపల్లి సందీప్ రావు, ఆళ్ల సుమన్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, మేనేజర్ శశిధర్ రావు, సేల్స్ ఆఫీసర్ వంశీకృష్ణ, ఫ్యాక్స్ యూనియన్ అధ్యక్షులు కే శెట్టి విక్రమ్, సొసైటీ కార్యదర్శులు బూరుగు సంతోష్ కుమార్, వి రమేష్, మదన్ మోహన్, ప్రసాద్, రవీందర్ రెడ్డి, సహకార అధికారులు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.